teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 115 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 7 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తెలంగాణ ఆర్టీఐ నూతన లోగో ఆవిష్కరణ

కొత్తగా నలుగురు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ

ముఖ్యమంత్రితో రాష్ట్ర కమిషనర్ల బృందం భేటీ





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### షెడ్యూల్ విడుదల

నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్

.. వివరాలు 2లో




## తెలంగాణ హౌసింగ్ బోర్డు భారీ వేలం

వివిధ ప్రాంతాల్లో ఫ్లాట్‌లు, ప్లాట్లు, భూముల విక్రయం

అక్టోబర్ 6 నుండి ఈనెల 20 వరకు వేలం నిర్వహణ

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఫ్లాట్‌లు, భూములు, కమర్షియల్ ప్లాట్‌ను విక్రయించేందుకు తెలంగాణ హౌసింగ్ బోర్డు సోమవారం నుంచి ఈనెల 20 వరకు వేలం వేయనుంది.






## కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌పై

# హెల్త్ అలర్ట్

### రెండేళ్ల లోపు చిన్నారులకు వాడొద్దు

### ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల



దగ్గు సిరప్ కారణంగా చిన్నారులు మృత్యువాత పడుతున్నారు. కోల్డ్రిఫ్ దగ్గు మందును వాడటంతో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సుమారు 14 మంది మరణించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమయింది. రెండేండ్లలోపు చిన్నారులకు దగ్గు, సర్ది సిరప్‌లు ఇవ్వొద్దని సూచించింది. ఈ మేరకు దగ్గు సిరప్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని మార్గదర్శకాలు విడుదల చేసింది.

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): సర్ది, దగ్గు తాత్కాలిమేనని, ఎక్కువ శాతం కేసులు స్వయంగానే తగ్గుతాయని జిల్లా వైద్యాధికారులకు హెల్త్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానలన్నిటికీ ఆదేశాలు చేరవేయాలని సూచించారు. దగ్గు తగ్గించేందుకు మొదట హోమ్ కేర్, పానీయాలు, విశ్రాంతి అవసరమని

మిగతా 2 లో

## థింక్ బిఫోర్ యూ

# డ్రంక్ అండ్ డ్రైవ్

- మద్యం తాగి వాహనం నడిపితే ఊచలు లెక్కపెట్టాల్సిందే
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై సోషల్ మీడియా వేదికగా సీపీ ట్వీట్
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సీపీ బాధ్యతలు చేపట్టిన సజ్జనార్ డిపార్ట్‌మెంట్‌లో తనదైన మార్క్‌ను చూపిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని మందుబాబులకు స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక నుంచి ఎవరైనా డ్రంక్ డ్రైవ్ చేస్తూ దొరికితే వారి తాట తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. తప్పతాగి వాహనాలు నడిపితే జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని కామెంట్ చేశారు. ఈ నేపథ్యంలోనే

మిగతా 2 లో

## మీటికెట్ యాప్‌లోకి టీజీఆర్టీసీ సేవలు

- తెలంగాణ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- త్వరలో అందుబాటులోకి ఇంటర్‌సిటీ బస్సు టికెట్లు
- క్యూఆర్ ఆధారిత బస్ పాస్‌లు
- డిజిటల్ గవర్నెన్స్ వైపు తెలంగాణ మరో ముందడుగు



02




## ప్రపంచ స్థాయి సౌకర్యాలతో

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

# పునరాభివృద్ధి

- రూ. 714 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ ఆధునికీకరణ
- రోజుకు 1.5 లక్షల మంది ప్రయాణికులు
- జీ౩ ఐకానిక్ భవనాలు, డబుల్ స్టోరీ స్కై కాన్‌కోర్స్ నిర్మాణం
- మల్టీలెవల్, అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సౌకర్యాలు
- 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు, స్కైవాక్‌లతో మెట్రో అనుసంధానం

సికింద్రాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రపంచ స్థాయి సౌకర్యాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను దాదాపు రూ.714 కోట్ల రూపాయలను దక్షిణ మధ్య రైల్వే కేటాయించింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల ఏర్పాట్లతో స్టేషన్ పునరాభివృద్ధి పనులు వేగంగా

మిగతా 4 లో

## హైదరాబాద్‌లో స్పెషల్ రీఫర్ రైలు ప్రారంభం

### తిమ్మాపూర్ - నవా షెవా మధ్య సేవలు ప్రారంభించిన డీపీ వరల్డ్

### వారానికి ఒకసారి, 43 రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లతో ప్రయాణం



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇండియా ఫార్మాస్యూటికల్ లాజిస్టిక్స్‌ను ప్రోత్సహించడంలో భాగంగా డీపీ వరల్డ్, హైదరాబాద్‌లో మొట్టమొదటి స్పెషల్ రీఫర్ రైలను ప్రారంభించింది. తిమ్మాపూర్ నుంచి

మిగతా 2 లో

## బీఆర్ఎస్ 'గల్లీలో లేదు..

# ఢిల్లీలో లేదు

- జూబ్లీహిల్స్‌లో పదేళ్లలో అభివృద్ధి శూన్యం
- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- ప్రత్యామ్నాయం బీజేపీయే
- బీఆర్ఎస్ కాంగ్రెస్ లపై ఎంపీ రఘునందన్ రావు విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా జూబ్లీహిల్స్‌లో జరిగిన అభివృద్ధి మాత్రం శూన్యం

మిగతా 2 లో

## సుప్రీంకోర్టులో సంచలన ఘటన




- చీఫ్ జస్టిస్ బీఆర్ గావయ్‌పై దాడికి లాయర్ యత్నం
- సీజేపై షూ విసిరేందుకు యత్నించిన లాయర్
- అప్రమత్తమై అడ్డుకున్న భద్రతా సిబ్బంది తోటి న్యాయవాదులు
- కోర్టు హాలులో 'సనాతన ధర్మం' నినాదాలు
- దాడిపై స్పందించిన సీజేఐ
- అదుపులోకి నిందితుడు లాయర్ కిషోర్ రాకేష్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. సోమవారం ఓ కేసు విచారణ సందర్భంగా

మిగతా 2 లో

## తెలంగాణలో మరో వారం రోజులు వర్షాలు

### ఉరుములు, మెరుపులతో కూడిన వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. ఒక్కోచోట

మిగతా 2 లో




## బీసీ రిజర్వేషన్ల పిటిషన్ తిరస్కరణ


### తెలంగాణ హైకోర్టునే ఆశ్రయించాలన్న సుప్రీంకోర్టు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన

మిగతా 2 లో

# ‘మీటికెట్’ యాప్‌లోకి టీజీఆర్టీసీ సేవలు

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) విభాగం నిర్వహిస్తున్న ‘మీటికెట్’ యాప్ ద్వారా త్వరలో టీజీఆర్‌టీసీ ఇంటర్‌సిటీ బస్సు సేవలు %ఎ% క్యూ ఆర్ ఆధారిత డిజిటల్ బస్ పాస్‌లు అందుబాటులోకి రానున్నాయి. స్టేట్ స్మార్ట్ మొబిలిటీ ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ విస్తరణతో ప్రయాణికులకు మరింత సౌకర్యం లభించనుంది. ఇక నుంచి బస్సు టికెట్లు, నెలవారీ పాస్‌లు మొబైల్‌లోనే పొందవచ్చు. 2025 జనవరి 9న ప్రారంభమైన మీటికెట్ యాప్ ఇప్పటికే మంచి ఆదరణ పొందుతోంది. ఇప్పటి వరకు 1.35 లక్షల డౌన్‌లోడ్లు, 2.6 లక్షల టికెట్ బుకింగ్స్, రూ.2 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. యాప్ రేటింగ్ 3.5కు పైగా ఉండగా, ప్రస్తుతం 221 ప్రదేశాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో, 123 పార్కులు, 16 దేవాలయాలు, ఆరు మ్యూజియాలు, ఖుత్బ్ షాహీ సమాధులు వంటి ప్రదేశాలు ఈ సేవల్లో ఉన్నాయి. టీజీఆర్‌టీసీ సేవలు చేర్చడంతో ఇకపై సాధారణ, మెట్రో డీలక్స్, మెట్రో ఎక్స్‌ప్రెస్, గ్రీన్ మెట్రో లగ్జరీ (ఏసీ), పుష్పక్ ఏసీ బస్సులకు కూడా డిజిటల్‌గా టికెట్లు, పాస్‌లు పొందవచ్చు. ఇది విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు వంటి ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. మొబైల్ యాప్ ద్వారా చెల్లింపు చేసుకోవచ్చు. దీంతో క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం మీటికెట్ పరిధిలో 98 అటవీ ప్రదేశాలు, 52 పర్యాటక బోటింగ్ సెంటర్లు, 16 దేవాదాయ శాఖ దేవాలయాలు, 9 వారసత్వ ప్రదేశాలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్ర పురావస్తు మ్యూజియం, గాంధీ సెంటెనరీ మ్యూజియం వంటి ప్రదేశాలను కూడా ఈ యాప్‌లో చేర్చారు. పర్యాటకులు, స్థానికులకు ఇది సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. టీజీఆర్‌టీసీ సేవల అధికారిక ప్రారంభ తేదీ త్వరలో ప్రకటించనున్నట్లు ఈఎస్‌డీ విభాగం వెల్లడించింది. ఇది రాష్ట్రంలో పౌర సౌకర్యాలను పెంచుతూ, డిజిటల్ గవర్నెన్స్ వైపు తెలంగాణ మరో ముందడుగు అని అధికారులు పేర్కొన్నారు.







# సుప్రీంకోర్టులో సంచలన ఘటన



మొదటి పేజీ తరువాయి

వాదనలు వినిపిస్తున్న ఓ లాయర్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గావయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు చూడగా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే అతడు సనాతన ధర్మాన్ని కించపరిచే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్ట బోమని బిగ్గరగా కోర్టు హాలులోనే నినాదాలు చేశారు. ఈ క్రమంలో సీజేఐ బీఆర్ గవాయ్ స్పందిస్తూ ఇలాంటి దాడుల తనను ఏమీ చేయలేవని మిగతా లాయర్లు తమ తమ వాదనలు వినిపించాలని సీజేఐ కోరారు. కొద్ది సేపు అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడినప్పటికీ ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లపై విచారణ ఉండటంతో వాతావరణం కాస్త చల్లబడింది. ఏది ఏమైనప్పటికి సుప్రీం కోర్టులో ఏకంగా చీఫ్ జస్టిస్ పై దాడికి ప్రయత్నించడం ప్రస్తుతం సంచలన పరిణామంగా మారింది. అయితే ఈ దాడి చేయడానికి పాల్పడిన లాయర్ కిషోర్ రాకేష్ ను సిబ్బంది బయటకు పంపించగా దాడిపై స్పందించిన పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

# బీఆర్ఎస్ ‘గల్లీలో లేదు.. ఢిల్లీలో లేదు


మొదటి పేజీ తరువాయి

అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అందుకే ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదని చెప్పారు. పదేళ్ల పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా కొనసాగిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. కొత్త జీఎస్టీ విధానంతో దేశంలోని ప్రతీ ఇంటికి ప్రయోజనం చేకూరిందని అన్నారు. అభ్యర్థి ప్రకటనకు సంబంధించి బీజేపీ ఓ విధానం ఉందని అన్నారు. తప్పకుండా జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. మరోవైపు హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. తప్పకుండా ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీవైపే చూస్తారనే నమ్మకం తమకుందని అన్నారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం ఆయన బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనతో జూటూరు కీర్తి రెడ్డి, వీరపనేని పద్మ కూడా ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో మరో వారం రోజులు వర్షాలు

మొదటి పేజీ తరువాయి



భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రానున్న వారంలో రోజుల్లో కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రాబోయే వారం రోజులపాటు రాష్ట్రంలో భిన్నమైన పరిస్థితులు ఉండే ఛాన్స్ ఉందని ఐఎండీ చెబుతోంది. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో అధిక ఎండలు, సాయంత్రి, రాత్రి వేళల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. రానున్న వారం రోజులు ఉదయం మధ్యాహ్నం వేళల్లో సాధారణ ఉష్ణోగ్రతలకంటే రెండు నుంచి మూడు డిగ్రీల అధికంగా నమోదు అయ్యే ఛాన్స్ ఉంది. ఎండ తీవ్రత పెరగడంతో తేమ శాతం పెరిగి వర్షాలకు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక ఈ వారం రోజులు వర్షాలతోపాటు పెద్ద ఎత్తున ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. అక్కడక్కడ వడగండ్ల వాన పడుతుందని అంచనా వేసింది ఐఎండీ. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. క్యూమిలోనింబస్‌మేఘాల కారణంగా వర్షాలు కురిస్తాయని తెలిపింది. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుందని ఐఎండి అంచనా వేసింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇక బుధవారం కూడా పలు జిల్లాల్లో వర్షం పడుతుందని ఐఎండీ హెచ్చరించింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని ఎ ల్లో అలెర్ట్ జారీ చేసింది. అక్టోబర్ 9న కూడా రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అక్టోబర్10న ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి,హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని అక్కడక్కడ వానలు పడతాయని తెలిపింది ఐఎండీ.

# బీసీ రిజర్వేషన్ల పిటిషన్ తిరస్కరణ

మొదటి పేజీ తరువాయి



జీవో నెం. 9ని సవాలు చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన వంగా గోపాల్‌రెడ్డి ఇటీవలే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తులు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించారు. ఓ వైపు తెలంగాణ హైకోర్టులో కేసు విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందని పిటిషనర్ తరపు లాయర్ కోర్టుకు తెలుపగా అక్కడ స్టే ఇవ్వకపోతే ఇక్కడకు వస్తారా? అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టునే ఆశ్రయించాలని పిటిషనర్ వంగా గోపాల్ రెడ్డి తరపు లాయర్‌కు సుప్రీం కోర్టు సూచించింది.

# తెలంగాణ ఆర్టీఐ నూతన లోగో ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్టీఐ నూతన లోగోను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, ఇటీవలే ఆర్టీఐలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా నలుగురు కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# కోల్డ్రిఫ్ “దగ్గు సిరప్‌పై” హెల్త్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. జీఎంపీ ప్రమాణాలతో తయారైన సిరప్‌లను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. అడల్టరేషన్ ఉన్న కోల్డ్రిఫ్ సిరప్ వాడొద్దని సూచించారు. బ్యాచ్ నంబర్ ఎస్ఆర్-13, మే 2025 తయారీ, ఏప్రిల్ 2027 గడువు ఉన్న సిరప్ రీకాల్ చేయాలని ఆదేశించారు. ఈ సిరప్‌లో ప్రమాదకరమైన డైఇథిలీన్ గ్లైకాల్ కలుషితం ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నదని పేర్కొన్నారు. సిరప్ ఉన్నవారు వెంటనే స్థానిక డ్రగ్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్ని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించారు. మరింత సమాచారం కోసం 1800-599-6969 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు.

# థింక్ బిఫోర్ యూ డ్రంక్ అండ్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్‌పై సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాలకు కారణమై మీ జీవితానికి మీరే వెలకట్టలేని జరిమానాను విధించుకోవద్దని అన్నారు. డ్రంకెన్ డ్రైవ్ మీతో పాటు ఎన్నో కుటుంబాలకు తీరని శోకాన్ని మిగుల్చుతుందని హితవు పిలారు. థింక్ బిఫోర్ యూ డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ కామెంట్ చేశారు. గుర్తుపెట్టుకోండి మద్యం తాగి వాహనం నడిపితే మూల్యం తప్పదు! బాధ్యత గల పౌరులుగా మద్యం తాగి వాహనం నడపకండి అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): బిహార్ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 13 నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21 వరుకు గడువు ఇచ్చింది. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన జరగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌ను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. మాగంటి గోపీనాథ్ భార్య సునీతను బరిలోకి దించిన బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000 కాగా, జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. లింగ నిష్పత్తి ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉంది. ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18-19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్ల పైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు, మిగతా 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు. విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు. సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చబడ్డారు, 663 మంది తొలగించబడ్డారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000గా నమోదైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

# తెలంగాణ హౌసింగ్ బోర్డు భారీ వేలం

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఫ్లాట్‌లు, భూములు, కమర్షియల్ ప్లాట్‌ను విక్రయించేందుకు తెలంగాణ హౌసింగ్ బోర్డు సోమవారం నుంచి ఈనెల 20 వరకు వేలం వేయనుంది. సోమవారం చింతల్, బాచుపల్లిలోని 22 రెసిడెన్షియల్ ప్లాట్లు, ఫ్లాట్‌లను బహిరంగంగా వేలం వేయనున్నారు. చింతల్‌లో 18 మిడ్ ఇన్‌కమ్ గ్రూప్, హై ఇన్‌కమ్ గ్రూప్ ప్లాట్లు, బాచుపల్లిలో నాలుగు ఫ్లాట్‌లు వేలం వేయనున్నారు. ఇక కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-1, ఫేజ్2-2లోని నాలుగు కమర్షియల్ వాణిజ్య ప్లాట్ల ఈ-వేలాన్ని అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహించనున్నారు. అందులో 726 చదరపు గజాలు, మిగిలినవి 2,397 చదరపు గజాలు, 2,420 చదరపు గజాలు, 6,549 చదరపు గజాల ప్లాట్లు ఉన్నాయి. ఇక నాంపల్లిలోని 1,148 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఒక కమర్షియల్ ప్లాట్‌ను ఈనెల 8న ఆన్‌లైన్‌లో వేలం వేయనున్నారు. అంతేకాకుండా ఈనెల 9, 10 తేదీల్లో చింతల్‌లోని 10,890 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్‌కు ఈ-వేలం నిర్వహిస్తారు. అదే రోజుల్లో, మహేశ్వరం మండలంలోని రావిర్యాలలో 13,503 చదరపు గజాలు, 5,953.20 చదరపు గజాలు, 3,630 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిని కూడా అమ్మకానికి పెట్టనున్నారు. సంగారెడ్డిలోని సదాశివపేట, జోగులాంబ గద్వాల్, నిజామాబాద్, మరికొన్ని జిల్లాల్లోని భూములను విక్రయించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో స్పెషల్ ‘రీఫర్ రైలు’ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నవా షెవా మధ్య దీని సేవలను అందిస్తుంది. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద తరలించాల్సిన వస్తువులను ఈ రీఫర్ రైలు ద్వారా సరఫరా చేస్తారు. ఫార్మా ఎగుమతులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వారానికి ఒకసారి మాత్రమే ప్రయాణించే ఈ రైలులో 43 రిఫ్రిజిరేటెడ్ కంటైనర్‌లు ఉంటాయి. ఇది నెలకు నాలుగుసార్లు ప్రయాణిస్తుంది. స్పెషల్ ట్రైన్ ప్రారంభించడం వల్ల 43 ట్రక్కుల అవసరం తగ్గడం మాత్రమే కాకుండా రోడ్డుపై రద్దీ కూడా కొంత తగ్గుతుంది. కార్బన్ ఉద్గారాలు కూడా 70 శాతం వరకు తగ్గుతాయి. ప్రతి కంటైనర్ ఖచ్చితమైన ఉష్ణోగ్రతను కలిగి ఉండటం కోసం కావలసిన ఏర్పాట్లను చేశారు. సాంకేతిక నిపుణులు దీనిని పర్యవేక్షిస్తూ ఉంటారు. కాబట్టి దీని ద్వారా వస్తువులను సురక్షితంగా గమ్యం చేర్చవచ్చు.

# నాలుగో బెటాలియన్లో 17వ బెటాలియన్ సిబ్బందికి శిక్షణ



మామునూరు, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు నాలుగో బెటాలియన్లో నేడు 17వ బెటాలియన్ ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది (100మంది)కి ఒక నెల రోజుల శిక్షణకు ముఖ్య అతిథిగా 4వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ డి. శివ ప్రసాద్ రెడ్డి వచ్చి శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విపత్తులు సంభవించునప్పుడు తక్షణమే సహాయక ఛర్యలు అందించుటకొరకు ప్రతి బెటాలియన్ లో 100మంది సిబ్బందితో ఒక %వాణ=ఖీ% బృందంను ఏర్పాటు చేసి వారికి మెడికల్ ఫస్ట్ రెస్పాండర్ కోర్స్, %జూా=% కోర్స్, %వాణ=జ% కోర్స్, రోప్ రెస్క్యూ ఆపరేషన్ వంటి కోర్స్ లలో 30రోజులపాటు నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందులో భాగంగానే మొదట మామునూర్ బెటాలియన్ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు 17వ బెటాలియన్ %వాణ=ఖీ% సిబ్బందికి శిక్షణ ప్రారంభించారాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 17వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎం.ఐ. సురేష్, 4వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ పి. శ్రీనివాసరావు,వీరన్న గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు, విజయ్, రవి, కార్తీక్, రాజ్ కుమార్ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మ గూడెం బాలికల ఆశ్రమ పాటశాలను, అంగన్వాడీ కేంద్రం , మండల ప్రాథమిక పాటశాలను, కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లైబ్రరీ తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల యొక్కవివరాలను, వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థులతో ముచ్చటించి వారి విషయావగహన పరీక్షించారు. విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం, డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాట్యాంశాలను పూర్తిచేయాలన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనంతో పాటు, మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేలా పాట్యాంశాలను భోదించాలని అన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, వారి యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్య సానిటేషన్ చేయాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్



ములుగు, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం మరియు మహిపాల్ రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే

## అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు రుణపడి ఉంటాం

## మిగులు రాష్ట్రాన్ని అప్పులు పాలు చెందింది మీరే కదా

## బిఆర్ఎస్ కా డోఖా కార్డ్ విడుదల చేసిన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీ



హనుమకొండ, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బి ఆర్ ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు శ్రీ కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కడియం కావ్యతో కలిసి పాల్గొన్నారు. పదేళ్ల గత బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై బీ ఆర్ ఎస్ కా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లలను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ : ప్రజలిచ్చిన అధికారాన్ని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకున్నారని, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రజలు మర్చిపోలేదు దశాబ్దం పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి, ఏవీ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసింది. కాంగ్రెస్ మాట మీద నమ్మకం ఉన్న పార్టీ. మేము ఇచ్చిన హామీలను దశల వారీగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. టీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఉన్న ఏకైక పని తప్పులను కప్పిపుచ్చుకోవడం, ప్రజల దృష్టి మళ్లించడం మాత్రమే. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దగా ప్రచారం చేసింది. వేలాది కుటుంబాలు నేడు షీట్ ఇళ్ళో, అద్దె ఇళ్ళో ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఫండ్లు విడుదల చేసింది. టీఆర్ఎస్ రైతు బంధు, రైతు బీమా అని గొప్పగా చెప్పుకున్నా, వాస్తవానికి రైతులకు రుణాలు మాఫీ కాలేదు. పంట కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంచారు. ఎరువుల కొరత, విత్తనాల కొరత రైతు దైనందిన కష్టాలు టీఆర్ఎస్ పాలనలో పెరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి బడ్జెట్లోనే రైతులకు పంటల బీమా పునరుద్ధరణ, సమయానుసారం ఎరువుల సరఫరా చర్యలు తీసుకుంది. మార్కెట్లో కనీస మద్దతు ధర (%మీూా%) హామీగా ఇచ్చి అమలు చేయడం మొదలుపెట్టింది. టీఆర్ఎస్ 2018లో ఇచ్చిన హామీ: ప్రతి నిరుద్యోగ యువకుడికి ₹3,016 భృతి. పదేళ్లపాటు అధికారంలో ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పరీక్షల వాయిదాలు, పేపర్ లీక్‌లు, అవినీతి యువత భవిష్యత్తుతో చెలగాటమాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలను వేగవంతం చేసింది. టీఆర్ఎస్ పాలనలో పాఠశాలలు మూతపడ్డాయి, హాస్టళ్లు మూసివేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు కొత్తగా ఎక్కడా ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మళ్లీ జీవం పోస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయడం మొదలుపెట్టింది. ప్రభుత్వ కళాశాలలకు ఫ్యాకల్టీ నియామకాలు జరుగుతున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌కు స్మార్ట్ సిటీ హామీ ఇచ్చినా, దాని అమలు వద్ద ఆగిపోయింది. మీరు చేస్తున్న బాకీ ప్రచారంలో మేము ప్రజలకు బాకీ ఉన్నమాట నిజమే అని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బాకీ ఉండటంలో తప్పు లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి ఆర్ ఎస్ బాగోతాలను ప్రజలకు చేరువ అయ్యేలా BRS కా దోఖాను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలుడల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో పోరాడుతాం



**డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క**
**42% బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ కృత నిశ్చయం**
**50% రిజర్వేషన్ల పరిమితిపై సుప్రీంకోర్టులో నేడు విచారణ**
**సీపెక్ సర్వే, ఎంపిరికల్ డేటాపై మంత్రుల బృందం చర్చ**
**తెలంగాణ తరఫున వాదనలు వినిపించనున్న అడ్వొకేట్లు**

హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో పోరాడుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్రంలో 50 శాతానికి మించి రిజర్వేషన్ల అమలు చేస్తున్నారని సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సోమవారం ఆ పిటిషన్ ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్వకేట్ ఆన్ రికార్డ్ శ్రవణ్ కుమార్, బీసీ సంక్షేమ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, కో-ఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, సాక్ష్యాలు, సర్వే వివరాలు, చట్టపరమైన అంశాలపై చర్చించారు.

భేటీ అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో పోరాటం చేస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో చట్టసభలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయని పేర్కొన్నారు. ఎంపిరికల్ డేటా ఉంటే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని 1991-90లోనే సుప్రీం కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. తెలంగాణలో చేసినట్లుగా సీపెక్ సర్వే ఎక్కడా చేయలేదని అన్నారు. ఎంపిరికల్ డేటాతో ముందుకొచ్చాం కాబట్టే కోర్టులో తనమకు ఇబ్బంది ఉంటుందని అనుకోవడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వొకేట్లు అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ్ దవే తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధం ఉన్నారని తెలిపారు. ఏది ఏమైనా రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# ప్రపంచ స్థాయి సౌకర్యాలతో "సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి"

మొదటి పేజీ తరువాయి

జరుగుతున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్‌ను ఎన్ఎస్ జీ1 స్టేషన్ (నాన్ సబర్బన్ గ్రేడ్ 1)గా వర్గీకరించారు. సంవత్సరానికి రూ. 500 కోట్ల ఆదాయం, 20 మిలియన్ల ప్రయాణికులు ప్రయానిస్తున్న స్టేషన్లు ఎన్ఎస్ జీ1 స్టేషన్ కిందకు వస్తాయి. రాష్ట్ర రాజధానిలో ఉన్న ఈ స్టేషన్‌కు ఎంతో ప్రధాన ప్రాముఖ్యత ఉంది. ఈ స్టేషన్‌లో సగటున రోజుకు 180 రైళ్లు ప్రయాణిస్తున్నాయి. రోజుకు 1.5 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. రాబోయే రోజుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందనే అంచనాతో ఆధునిక సౌకర్యాలతో స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ కాంప్లెక్స్‌ను ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలతో రూపొందిస్తున్నారు.

**చేపడుతున్న పునరాభివృద్ధి పనులు**

జీ౦3 అంతస్తులతో నార్త్ సైడ్ వైపున కొత్త ఐకానిక్ స్టేషన్ బిల్డింగ్స్ జీ౦3 అంతస్తులతో సౌత్ సైడ్ భవనం రిటైల్, కేఫ్టేరియాలు, వినోద సౌకర్యాల కోసం స్థలాలతో పాటు ఒకే చోట అన్ని రకాల ప్రయాణీకుల సౌకర్యాలతో డబుల్ స్టోరీ స్కై కాన్కోర్స్ స్టేషన్. నార్త్ సైడ్ బహుళస్థాయి పార్కింగ్, సౌత్ సైడ్ అండర్ గ్రౌండ్ పార్కింగ్. నార్త్, సౌత్ వైపున రెండు ట్రావెలేటర్లతో సహా రెండు వాక్‌వేలు (7.5 మీ) నిర్మాణం. 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, ట్రావెలేటర్లతో పాటు ఒక ఎఫ్ ఓబీ (4.5 మీ), స్టేషన్‌లో మరొక ఎఫ్ ఓబి (7.0 మీ), స్కైవాక్ (9.0 మీ) 7255 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈస్ట్, వెస్ట్ మెట్రో స్టేషన్ల స్కైవేతో అనుసంధానిస్తూ నార్త్ సైడ్ వాక్‌వే ఏర్పాటు. కొత్త స్టేషన్ వాతావరణానికి అనుగుణంగా ఉన్న ప్లాట్‌ఫారమ్‌ల పునరుద్ధరణ, రాక అండ్ బయలుదేరే ప్రయాణీకుల క్రాస్ కదలికలను, వాహనాల కదలికలను నివారించడానికి ప్రత్యేక ఎంట్రీ అండ్ ఎగ్జిట్ బ్లాక్‌ల ఏర్పాటు. 5000 కేడబ్లుపి సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు.

**స్టేషన్ పునరాభివృద్ధిలో ప్రధాన లక్ష్యాలు**

మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్ అండ్ ప్రయాణీకులను ఒక మోడ్ నుండి మరొక మోడ్‌కు సజావుగా బదిలీ చేయడం, రైలు ప్రయాణీకుల మెరుగైన కనెక్టివిటీ, మొబిలిటీ, ప్రయాణీకులకు అనుకూలమైన పికప్, డ్రాప్ ప్రాంతాలు, తగినంత పార్కింగ్ సౌకర్యం, తిరుగుతున్న ప్రాంతంలో రద్దీని తగ్గించడం, నగర రహదారి నెట్‌వర్క్‌తో అనుసంధానించడం, వ్యాపార అవకాశాలు, ఆదాయ ఉత్పత్తినీ సృష్టించడం దిశగా ఈ స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

**పునరాభివృద్ధి పనుల వివరాలు**

నార్త్ సైడ్ ఉన్న బుకింగ్ కార్యాలయం స్థానంలో తాత్కాలిక బుకింగ్ కార్యాలయం నిర్మించారు. నూతన ఆర్పీఎఫ్ భవనం పనులు పూర్తయ్యాయి. సౌత్ సైడ్ చేపడుతున్న బేస్మెంట్ నిర్మాణ పనులు దాదాపు 95% పూర్తయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్ లెవల్ రోడ్లు, డ్రెయిన్లు అండ్ ఇతర సివిల్ పనులు పూర్తయ్యాయి. సౌత్ సైడ్ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ నుండి వెళ్ళే ప్రయాణీకులకు డ్రాప్ ఆఫ్ జోన్‌గా ఉండగా, బేస్మెంట్ 1 దక్షిణం వైపు వచ్చే ప్రయాణీకులకు పికప్ జోన్‌గా ఉంటుంది. బేస్మెంట్ 2 వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కోసం ఏర్పాటు చేశారు. ఇది దాదాపు 200 ఫోర్ వీలర్ వాహనాలను నిలిపే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మిగిలిన పనిని పూర్తి చేయడానికి, వాహనాలు సజావుగా కదలికను నిర్ధారించడానికి, ప్రస్తుత స్టేషన్ భవనం సౌత్ సైడ్ ఉన్న అప్రోచ్ వైపు ప్రయాణీకుల కోసం తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేశారు. ప్లాట్‌ఫామ్ 10 వద్ద, టూ వీలర్ పార్కింగ్ కోసం 960 చదరపు మీటర్లు, ఫోర్ వీలర్ల కోసం 2031 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఇప్పుడు, ఈ పార్కింగ్‌ను తాత్కాలికంగా ప్లాట్‌ఫామ్ 10 వైపున ఉన్న బేస్‌మెంట్ పార్కింగ్‌కు మార్చారు. బేస్‌మెంట్ పార్కింగ్‌లో దాదాపు 200 కార్లను ఉంచవచ్చు, వీటిని సౌలభ్యం ప్రకారం కార్లు, టూ వీలర్ల కోసం ఉపయోగించవచ్చు. సౌత్ వైపున ఉన్న భవనాన్ని విస్తరిస్తూ నూతన భవనం ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 55% పని పూర్తయింది. 2వ అంతస్తు వరకు స్తంభాల వేయడం, స్లాబ్ షట్టరింగ్ పని జరుగుతుంది. నార్త్ సైడ్ ఉన్న గణేష్ టెంపుల్ సమీపంలో మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇవి దాదాపు 95% పనులు పూర్తయ్యాయి. స్టేషన్ బిల్డింగ్ నార్త్ సైడ్ అంతస్తుల ఎంఎల్సిపి ఉంటుంది. ప్రస్తుతం, పునాది పనులు పూర్తయ్యాయి. ప్లాట్‌ఫారమ్ 1వద్ద, టూ వీలర్ పార్కింగ్ కోసం 759 చదరపు మీటర్ల స్థలం, ఫోర్ వీలర్లకు 2465 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్థలం కేటాయించారు. ఈ పార్కింగ్ ఇప్పటికీ ఆపరేషన్‌లో ఉంది. పూర్తయిన తర్వాత, ప్లాట్‌ఫారమ్ 1 పార్కింగ్ ఇక్కడికి మార్చనున్నారు.

నార్త్ సైడ్ బేస్మెంట్ (బేస్మెంట్ ౦ గ్రౌండ్ ౦ మెయిన్ ౦ 2 అంతస్తులు) ఉన్న ప్రధాన భవనం, యుటిలిటీ రీలొకేషన్ పనులు పూర్తయ్యాయి. సివిల్ నిర్మాణం పూర్తయింది. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ వైపు ఫినిషింగ్ పనులు జరుగుతున్నాయి. సెంట్రల్ ఎఫ్ఓబి ప్రాంతంలో తాత్కాలిక వెయిటింగ్ హాళ్లు, కొన్ని ఆఫీస్ గదులు ఏర్పాటు చేశారు.

**స్టేషన్ డిమాండ్లకు అనుగుణంగా విద్యుత్ స్టేషన్లు**

స్టేషన్ డిమాండ్లకు అనుగుణంగా అవసరమైన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ల సామర్థ్యం పెంచి ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుత 11 కెవీ స్థానంలో 33 కెవీ సామర్థ్యం గల రెండు ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లు రానున్నాయి. దీని ప్రకారం, సౌత్ సైడ్ ఒక 33 కెవి ఈ ఎస్ ఎస్ కోసం పనులు ప్రారంభించబడ్డాయి. ఇప్పటికే, సివిల్ ఫ్రేమ్ నిర్మాణం,గోడలు పూర్తయ్యాయి.




## ముదిరాజులు చామంతుల రాజు ను ఆదర్శంగా తీసుకోవాలి

జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



సిద్దిపేట, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 2 లో ఉత్తీర్ణుడై తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన చామంతుల రాజు ముదిరాజ్ ను చిన్నకోడూరు మండల ముదిరాజ్ సంఘం పక్షాన నాయకులు సన్మానించారు ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాసు ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి మేడికాయల వెంకటేశం మండల మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన శామంతరావు రాజు చిన్నప్పుడే తండ్రిని కోల్పోయి అనేక కష్టాలను ఎదుర్కొంటూ తల్లితో చేదోడు వాదోడుగా పనిచేస్తూ పసితనము నుండే చదువుపై మమకారం పెంచుకొని కష్టమైనా ఇష్టంగా చదివి మొదట కానిస్టేబుల్ గా డీఎస్సీ రాశి ఉపాధ్యాయునిగా ప్రస్తుతం గ్రూప్ 2 సాధించి సెక్రటేరియట్లో ఉద్యోగం సాధించడము రాజు యొక్క గొప్ప సామర్థ్యం అని చెప్పచ్చని అతని పోరాటంలో పేదరికం అడ్డు కాలేదని గ్రామంలో కూలీగా పని చేస్తూనే సొంత కష్టం మీద చదువుకొని ఈ స్థాయికి వచ్చిందంటే ముదిరాజ్ జాతి నిరుద్యోగ యువత ఆదర్శంగా తీసుకొని ఆ విధంగా కష్టపడి ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ ఉద్యోగాలు సాధించాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్, పడిగే ప్రశాంత్, జిల్లెల్ల సుధాకర్, గాడిచర్ల నాగరాజు, యాట రాజేష్, గుడిపల్లి వికాస్ తదితరులు ఉన్నారు

# దసరా, వీకెండ్ ఎఫెక్ట్

**హైదరాబాద్‌లో భారీ ట్రాఫిక్ జామ్**

**మెట్రో స్టేషన్లకు పోటెత్తిన ప్రయాణికులు**



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దసరా పండగ, వీకెండ్ ముగించుకుని నగర వాసులు తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. దీంతో సిటీ ఔట్స్ కట్స్ లో సోమవారం పొద్దుపొద్దున్నే భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో సోమవారం ఉదయం ఆఫీస్‌లకు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మార్గంలో ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు మెట్రోకు పోటెత్తారు. దీంతో మెట్రో రైళ్లన్ని కిక్కిరిసిపోయాయి. సోమవారం ఉదయం ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ కు ప్రయాణికులు భారీ సంఖ్యలో క్యూ కట్టారు. రద్దీ పెరగడం అందుకు తగిన ఏర్పాట్లు చేయలేకపోయారని ప్రయాణికులు మెట్రో తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్కలేటర్లు పని చేయడం లేదని, ప్లాట్ ఫారంకు చేరేందుకు గంటల సమయం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక నగరంలో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడంలో అధికారులు విఫలం అయ్యారని ప్రయాణికులు సామాజిక వేదికల ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు బారులు తీరాయి.

# ఇదేనా ఇందిరమ్మ పాలన..?

**బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఫీజులపై కవిత ఫైర్**

**రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు**



హైదరాబాద్, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): పేదింటి బిడ్డలను రేవంత్ రెడ్డి సర్కార్ చదువులకు దూరం చేస్తోందని ఇదేనీ ఇందిరమ్మ పాలన అని మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో భాగంగా ప్రైవేట్ స్కూళ్లలో చదువుతోన్న వేలాది మంది విద్యార్థుల ఫీజులు చెల్లించని ప్రభుత్వంపై ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద నయా పైసా ప్రైవేటు పాఠశాలలకు నిధులు విడుదల చేయలేదని ఆమె మండిపడ్డారు. ఫీజులు చెల్లించడం లేదని విద్యార్థులను తరగతి గదుల్లోకి అనుమతించడం లేదని కవిత ధ్వజమెత్తారు. నల్గొండ, జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం దసరా సెలవుల తర్వాత వచ్చిన విద్యార్థులను క్లాస్ రూముల్లోకి అనుమతించకుండా బయటే నిలబెట్టారని, ఫీజులు చెల్లిస్తే కానీ లోపలికి రానిచ్చేది లేదని తేల్చిచెప్పిందని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో స్కూళ్లను నడుపలేకపోతున్నామని తమకు ఫీజులు చెల్లించకుంటే విద్యార్థుల తల్లిదండ్రులే ఆ భారం మోయాలని యాజమాన్యం స్పష్టం చేసింది. తమ గోడు చెప్పుకునేందుకు జగిత్యాల కలెక్టరేట్‌కు వెళ్లిన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి ఉపశమనం దక్కలేదన్నారు. ఫీజుల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి విన్నవించుకోవాలని కలెక్టరేట్ సిబ్బంది సలహా ఇచ్చారు. ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా ప్రజా పాలన అంటూ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు!

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర

లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్దీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం






**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు. ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు




ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

## అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 6:** కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపీనాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# దూసుకెళ్తున్న బంగారం ధరలు

- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420
- కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక



**న్యూఢిల్లీ,అక్టోబర్ 6:** బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

# ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,అక్టోబర్ 6:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

# కంటిని కాపాడుకుందాం



ప్రతి రోజూ మనం తినే ఆహారంలో ఉండే అధిక చక్కెర మన కళ్లకు ఎంత నష్టం చేకూరుస్తుందో ఆలోచించారా? ఆహారం ద్వారా శరీరంలోకి చేరే చక్కెర.. మధుమేహానికి మాత్రమే కాకుండా కంటి జబ్బులకు, దంతాల ఇన్‌ఫెక్షన్‌కు కూడా కారణవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో లేకపోతే దీర్ఘకాలంలో కంటి చూపుపై తీవ్ర ప్రభావమే పడుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మధుమేహం ప్రధానంగా రెటీనాలోని చిన్న రక్తనాళాలను నెమ్మదిగా దెబ్బతీస్తుంది. డయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా, కంటి శుక్లాల వంటి సమస్యలు శాశ్వత నష్టాన్ని కలిగిస్తాయి. అందుకే లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా వైద్యున్ని సంప్రదించడం ఉత్తమం. అసలు అలాంటి సమస్యల నుంచి మన కళ్లను కాపాడుకోవడం కోసం కేవలం మందులను మాత్రమే ఎంచుకుంటే సరిపోదు తినే ఆహారంలో కూడా జాగ్రత్త వహించాలని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సమతుల ఆహారం: ఆకుపచ్చ కూరగాయలు, తాజా పండ్లు, తృణధాన్యాలు వంటివి ఎక్కువ తీసుకోవాలి. అవి చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. తద్వారా కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. స్వీట్లు, ప్రాసెస్ చేసిన చిరుతిండ్లకు దూరంగా ఉండటం మంచిది. ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో తియ్యని పానీయాలు, చిరుతిండ్లకు దూరం ఉంటే మరీ మంచిది. ప్యాక్ చేసిన పండ్ల రసానికి బదులు తాజా పండ్లు తీసుకోవడం వల్ల కూడా చక్కెర నియంత్రించినవాళ్లమవుతాం.

జీవన శైలిలో మార్పు: మధుమేహాన్ని అదుపు చేయడంలో తినే తిండితో పాటు నడక, వ్యాయామం అత్యంత ముఖ్యం. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంటుంది. వ్యాయామం రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. ధూమపానానికి దూరంగా ఉండాల్సిందే. స్క్రీన్ సమయాన్ని తగ్గించి కళ్లకు అవసరమైనంత విశ్రాంతినివ్వాలి. నీరు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది.

# శరీరంలో విటమిన్ డి లోపం నివారించడానికి చిట్కాలు

విటమిన్ డి3 ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంచడంలో, అలసటను తగ్గించడంలో, మానసిక స్థితిని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఈ విటమిన్ పొందడానికి సూర్యరశ్మి ఉత్తమ మార్గం. అదనంగా, ఈ విటమిన్ కొన్ని ఆహారాల నుండి కూడా పొందవచ్చు. మీరు ఈ ఆహారాన్ని చేర్చుకుంటే, మీకు ఖచ్చితంగా ఈ విటమిన్ డి3 లభిస్తుంది.




**చేపలు:**

సాల్మన్, , సార్డిన్, ట్యూనా చేపలు విటమిన్ డితో సమృద్ధిగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె, మెదడుకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని రోజువారీ ఆహారంగా తయారు చేసి తినవచ్చు.

**గుడ్డు పచ్చసొన:**

గుడ్డు పచ్చసొనలో విటమిన్ డి ఉంటుంది. రెండు గుడ్లలో దాదాపు 82 IU విటమిన్ డి ఉంటుంది. మీరు ఫ్రీ-రేంజ్ కోళ్ల గుడ్లను ఉపయోగిస్తే ఇంకా మంచిది. మీరు గుడ్డు బుర్జీ, గుడ్డు ఆమ్లెట్ కూడా తయారు చేసి తినవచ్చు.

పాలు, సోయా/బాదం పాలు, నారింజ రసం, అనేక అల్పాహార తృణధాన్యాలు విటమిన్ డితో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మీరు మరిన్ని విటమిన్ డి ప్రయోజనాలను పొందవచ్చు.

**పుట్టగొడుగులు:**

ఇది శాఖాహారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుట్టగొడుగులలో D2 ఉంటుంది. కాంతికి గురికావడం వల్ల పుట్టగొడుగులలో తక్కువ మొత్తంలో D3 ఉండవచ్చు. దీనిని ఇతర కూరగాయలతో తినవచ్చు.

**చీజ్:**

కొన్ని రకాల చీజ్ లలో కొంత విటమిన్ డి3 ఉంటుంది. దీన్ని మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఇంకా మంచిది.

వెన్న, దేశీ నెయ్యి: వెన్న, నెయ్యిలో విటమిన్ డి3 తక్కువ మొత్తంలో ఉంటుంది. వీటిని రోజూ తీసుకోవడం వల్ల విటమిన్ డి3 ఉత్పత్తికి ఖచ్చితంగా సహాయపడుతుంది.



# తక్కువగా ఒమేగా!

'అల్జీమర్స్' బాధితుల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయట. సాధారణ మహిళలతో పోలిస్తే.. చిత్తవైకల్యం ఉన్న మహిళల్లో 20శాతం తక్కువగా ఉన్నట్లు ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. 'కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్' ఆధ్వర్యంలో ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా అల్జీమర్స్ ఉన్న 306 మంది, తేలికపాటి సమస్య ఉన్న 165 మంది, ఆరోగ్యకరమైన 370 మందిని ఎంపికచేశారు. వారి రక్తంలో కొవ్వు సమ్మేళనాలైన లిపిడ్ల స్థాయిలను విశ్లేషించారు. అల్జీమర్స్‌తో బాధపడుతున్న స్త్రీలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు.

నిజానికి అల్జీమర్స్ వ్యాధి పురుషుల కంటే మహిళల్లో రెండు రెట్లు ఎక్కువగా కనిపిస్తుంది. మహిళల సగటు జీవితకాలం ఎక్కువ కావడం, హార్మోన్లలో తేడాలు, రోగనిరోధక ప్రతిస్పందనలు, విద్యా అవకాశాలు వంటి వివిధ అంశాలు ఈ వ్యాధి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అధ్యయనకారులు చెబుతున్నారు.

అంతకుముందు జంతువులపై జరిపిన పలు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని తెలిపారు. ఒమేగా-3 సప్లిమెంటేషన్ మెదడులోని బీటా-అమిలాయిడ్ స్థాయిలను తగ్గిస్తుందని అంటున్నారు. అదే సమయంలో అల్జీమర్స్‌తో బాధపడుతున్న వృద్ధులకు ఒమేగా-3 సప్లిమెంట్లు ఇవ్వడం వల్ల.. వారి జ్ఞాపకశక్తి పనితీరు ఏమాత్రం మెరుగుపడలేదని గుర్తించారు. అందుకే, మొదటి నుంచీ ఒమేగా-3 సప్లిమెంట్లను తీసుకుంటే భవిష్యత్తులో అల్జీమర్స్ వచ్చినా.. వ్యాధి తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# కిడ్నీ వ్యాధులపై నీళ్లు చల్లండి

పొడిగా, వేడిగా ఉండే వాతావరణంలో నివసించే వారిలో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఇతర ప్రాంతాల వారికంటే ఎక్కువగా ఉంటుంది. వాతావరణ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే అయిదు నుంచి ఏడు డిగ్రీలు అధికంగా ఉన్నట్లయితే.. ఆ ప్రాంతంలో ఉండేవాళ్లలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే సమస్యలు 30 శాతం పైగా ఎక్కువగా ఉంటాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ఉష్ణోగ్రత మధ్యస్థంగా (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కన్నా తక్కువ ఉష్ణోగ్రత) ఉండే ప్రదేశం నుంచి వేడి ప్రదేశానికి (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత) వలసవెళ్లి జీవించే వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడుతున్నాయి.

కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి భౌగోళిక పరిస్థితులకు సంబంధం స్పష్టమవుతున్నది. గ్రామీణ, పట్టణాలలో ఆరుబయట, అధిక వేడి వాతావరణంలో చాలామంది పనిచేస్తుంటారు. కొంతమంది వృత్తి, ఉద్యోగ పనుల్లో పడి నీళ్లు తాగడం నిర్లక్ష్యం చేస్తుంటారు. కొన్ని పని ప్రదేశాల్లో నీళ్లు తాగేందుకు సరైన అవకాశం ఉండదు. టాయ్‌లెట్లు అందుబాటులో లేనప్పుడు, దూర ప్రయాణాలు చేస్తున్నప్పుడు మూత్రం రాకుండా ఉండేందుకు మహిళలు నీళ్లు తాగకుండా ఉంటారు. ఇటువంటి వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది.

**రాళ్ల జాడ చెప్పే నొప్పి**

శరీరంలో నీటి పరిమాణం తగ్గడం (డీహైడ్రేషన్) వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. వాతావరణ ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శరీరం నుంచి నీరు చెమట రూపంలో బయటికి పోతుంది. తగినన్ని నీళ్లు తాగితే శరీరం కోల్పోయిన నీరు భర్తీ అవుతుంది. దాహాన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో నీరు తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు గురవుతారు. శరీరంలో నీరు తక్కువైతే మూత్రం చిక్కబడి ఆమ్ల (యాసిడ్) రూపానికి మారుతుంది. శరీరధర్మ క్రియల తర్వాత వెలువడిన సోడియం, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫేట్, ఆక్సలేట్స్, యూరిక్ ఆసిడ్ లాంటివి మూత్రపిండాలకు చేరుకుంటాయి. శరీర ద్రవాలు, మూత్రం చిక్కబడటం వల్ల ఇవి కిడ్నీలలో ఉండిపోతాయి.

కొంతకాలానికి ఇవి గట్టిపడి స్ఫటికాలుగా మారతాయి. ఇవి క్రమంగా ఒక్కచోటచేరి చిన్న రాళ్లుగా రూపొందుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడిన విషయం చాలాకాలం పాటు వ్యక్తి ఎరుకలోకి రాకపోవచ్చు. ఆ రాళ్లు మూత్రపిండాల నుంచి యురేటర్ (మూత్రపిండాలను, మూత్రాశయాన్ని కలిపే నాళం)లోకి జారి మూత్రాన్ని అడ్డుకున్నప్పుడో, ఆ నాళంలో ఇరుక్కొని నొప్పి కలిగినప్పుడో సమస్య ఉందని తెలుస్తుంది. ఇదే సమయంలో వీపులో, పొట్టలో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. తరచూ మూత్రానికి వెళ్లాల్సి రావటం, మూత్రం విసర్జించేప్పుడు నొప్పి తలెత్తడం లాంటి లక్షణాలు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడ్డాయనేందుకు సూచనలుగా చెప్పుకోవచ్చు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం పడుతుంది. కడుపులో తిప్పడం, వాంతులు కూడా అవుతాయి.



**యూటీఐ ఇన్‌ఫెక్షన్ గుర్తించటం ఎలా?**

మూత్రనాళపు ఇన్ఫెక్షన్‌ని ప్రారంభంలోనే గుర్తిస్తే ఇన్ఫెక్షన్ మూత్రపిండాలకు ప్రమాదకరంగా పరిణమించకుండా చేయవచ్చు. కొన్ని స్పష్టమైన లక్షణాల ఆధారంగా యూటీఐ ఇన్‌ఫెక్షన్‌ని తేలిగ్గా గుర్తించవచ్చు.

**మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి**

తరచూ మూత్రానికి వెళ్లాలనిపించడం

విసర్జించే మూత్ర పరిమాణంలో స్వల్పంగా తగ్గుదల

పొట్టదిగువ భాగంలో, వీపులో ఒత్తినట్లుగా అనిపించడం, నొప్పి కలగడం

అకారణంగా అలసట

వణుకుతో కూడిన జ్వరం

యూటీఐ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు అనుమానం ఉంటే డాక్టరును సంప్రదించాలి. వ్యాధి నిర్ధారణ అయితే.. వెంటనే చికిత్స చేస్తే యూటీఐ ఇన్‌ఫెక్షన్, కిడ్నీల్లో రాళ్ల సమస్య తొందరగా అదుపులోకి వస్తాయి. సత్వర చికిత్సతో కిడ్నీలకు ప్రమాదం తప్పుతుంది.

**నిర్ధారణ-చికిత్స**

ఈ లక్షణాలు కనిపించనపుడు ఎక్స్ రే, యూరిన్, సి.టి.స్కాన్, అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించి మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నదీ లేనిది నిర్ధారించవచ్చు. రాళ్లు చిన్నవిగా ఉంటే బయటికి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు కలిగే బాధ నివారణకు మందులు ఇస్తారు. మందులతోపాటు సమృద్ధిగా (రోజుకు కనీసం 3-4 లీటర్ల) నీళ్లు తాగాలి. ఆ విధంగా చేయటం వల్ల మూత్రంతో రాళ్లు బయటికి వెళ్లిపోతాయి. 5 మిల్లీమీటర్లు అంతకన్నా చిన్నవిగా ఉన్న రాళ్లు ఈ విధంగా మూత్రంతోపాటు వెళ్లిపోగలుగుతాయి. అంతకంటే పెద్దవిగా ఉండే రాళ్లను చికిత్స ద్వారా తొలగించవచ్చు.

**కఠినమైన రాళ్లను ఈజీగా కరిగించండి!**

ఆహార అలవాట్లలో కొద్దిపాటి మార్పులు చేసుకోవటం ద్వారా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా జాగ్రత్తపడవచ్చు. మార్పులు ఆ సమస్యను పరిష్కరించటమే కాకుండా మూత్రపిండాలు సహా మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవటంలోనూ తోడ్పడతాయి.

**నీరే ఔషధం**

వేసవిలో ఇంట్లోనే ఉండేవాళ్లు, కార్యాలయాల్లో ఉండి పనిచేసేవాళ్లు రోజులో 3 నుంచి 4 లీటర్ల నీళ్లు తాగాలి. అదే ఆరుబయట పనిచేసే వాళ్లయితే.. 4 నుంచి 5 లీటర్ల నీళ్లు తాగాలి. గంటల తరబడి మూత్రం రాకుండా ఉందంటే ఆ వ్యక్తి తగినన్ని నీళ్లు తాగట్లేదని అర్థం చేసుకోవాలి. ఏడాదిలో ఏ రుతువులోనైనా శరీరానికి కావాల్సినన్ని మంచినీళ్లు తాగాలి. నీళ్లే మూత్రపిండాలను ఆదుకుంటాయి. తినేప్పుడు, దప్పికైనప్పుడు తాగడంతోపాటు, పడుకునే ముందు మంచినీళ్లు తాగటం అలవాటు చేసుకోవాలి. పడుకునే ముందు మంచినీళ్లు తాగితే రాత్రి శరీరానికి తగినంత నీరు అందుతుంది.

**నిమ్మరసం తాగండి**


వాతావరణం కాస్త వేడిగా ఉందంటే చాలు.. చాలామంది సోడా, ఐస్ టీ, చాక్‌లెట్ షేక్ లాంటివి తాగుతుంటారు. ఇవి రక్తంలో ఆక్సలేట్ అనే యాసిడ్‌ను పెంచుతాయి. ఈ యాసిడ్ మూత్రపిండాలలో రాళ్లు పెరగటానికి కారణమవుతుంది. వీటికి బదులుగా నిమ్మరసం తాగండి. కాలంతో సంబంధం లేకుండా పెరుగుతున్న ఉష్ణోగ్రతను తట్టుకోవడానికి ఇది సాయపడుతుంది. అలాగే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటాన్ని నిరోధిస్తుంది.

**ప్రొటీన్‌కి పరిమితి**

మాంసం, చేపలు, గుడ్ల ద్వారా లభించే ప్రొటీన్ వల్ల క్యాల్షియం, యూరిక్ యాసిడ్‌తో రాళ్లు ఏర్పడుతున్నాయి. మాంసాహారంలో ఉండే 'ప్యూరిన్స్' అనే పదార్థాలు జీర్ణక్రియ వల్ల యూరిక్ యాసిడ్స్‌గా విడిపోతాయి. కాబట్టి పోషకాహారమే అయినా దాని పరిమాణం ఎక్కువైతే శరీరంలో ఏర్పడే యూరిక్ యాసిడ్ పరిమాణం కూడా పెరుగుతుంది. ఈ సమస్య రాకుండా ఉండేందుకు మాంసాహారాన్ని పరిమితంగా తినాలి. ఆహార అలవాట్లలో కచ్చితంగా పరిమితి విధించుకోవాలి.

**ఉప్పుతో ముప్పు**

సాధారణ ఉప్పులో ఉండే సోడియం లవణం వల్ల మూత్రంలో



చేరే క్యాల్షియం పరిమాణం పెరుగుతుంది. మూత్రపిండాల్లో చేరిన కాల్షియం ఘనీభవించి రాళ్లుగా మారుతుంది.

**కెఫిన్ తగ్గితే మేలు**

ఇక కాఫీ, టీ తరుచూ తీసుకుంటూ ఉండటం ద్వారా శరీరానికి అదనంగా నీరు అందిస్తున్నట్లు చాలా మంది భావిస్తారు. కానీ వీటిలో ఉండే కెఫిన్ వల్ల దేహం నీరు కొల్పోయేస్థితి (డీహైడ్రేషన్)కి చేరుతుంది. అందువల్ల టీ-కాఫీలను తగ్గించాలి. వీలైతే మానేయాలి.

**మూత్రనాళ బాధలు తగ్గేదెలా?**

తగినన్ని నీళ్లు తాగకపోతే శరీరంలో నీరు, ద్రవాల శాతం తగ్గుతుంది. ఈ స్థితిలో మూత్రం తక్కువ పరిమాణంలో తయారవుతుంది. మూత్రాశయంలో ఎక్కువ ఒత్తిడి కలిగినప్పుడే మూత్రం విడుదలవుతుంది. తక్కువ మూత్రం తయారయ్యేప్పుడు ఎక్కువ ఒత్తిడి కలగడానికి సమయం కూడా ఎక్కువే పడుతుంది. మూత్రాశయంలో మూత్రం ఎక్కువ సమయం నిలువ ఉన్నప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనినే మూత్రనాళ (యూనినరీ ట్రాక్) ఇన్ఫెక్షన్ అంటారు. మూత్రపిండాలు, వాటి నుంచి మూత్రాన్ని మూత్రాశయానికి చేర్చే యురేటర్ నాళాలు, మూత్రాశయాన్ని కలిపి 'యూరినరీ ట్రాక్' అంటారు.

యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ (యూటీఐ) బాధితుల్లో సాధారణంగా కనిపించే సమస్య సిట్కస్టైటిస్. దీనిలో మూత్రాశయ కుడ్యం వాపునకు గురవుతుంది. అందువల్ల తరచూ మూత్రం వస్తున్నట్లుగా అనిపిస్తుంది. మూత్రవిసర్జన సమయంలో నొప్పి కలుగుతుంది. మూత్రం రక్తంతో, అసాధారణ వాసన కలిగి ఉంటుంది. పొట్టదిగువ భాగంలో నెమ్మదిగా లేదా నిరంతరాయంగా నొప్పి కలుగుతుంది. యూటీఐ ఇన్‌ఫెక్షన్ బాధితుల్లో తొంభై శాతం మందిలో ఇ.కోలి బాక్టీరియాను గుర్తించారు. ఆహారనాళంలో సహజంగా ఉండే సూక్ష్మజీవులు యురెథ్రాలోకి ప్రవేశించడం వల్ల ఈ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది.

# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను




### టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!

### బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!

వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు. మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా? అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.




**వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా):**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్



## భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

### ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ

### వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు

### అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు. తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి. ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. కోహ్లీ, రోహిత్ నిబద్ధత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్ధంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వారు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!



భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు BCCI జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు BCCI ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది. కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది. మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ vs ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా vs ఆస్ట్రేలియా T20I టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

## టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్

కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు. భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%హాహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది. సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. %ఖూా% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024%-%25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు. ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపింగ్‌లో, అతను 37 క్యాచ్‌లు తీసుకున్నాడు. ఆరు స్టంపింగ్‌లు చేశాడు.


# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం



వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది. వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే. వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది. వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు. వీవీఎస్ లక్ష్మణ్ గురించి మాట్లాడితే, అండర్-19 స్థాయిలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లలో 110.50 సగటుతో 441 ??పరుగులు చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీని చూస్తే, అతను కూడా ఈ ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రస్తుతం కారవాన్ అండర్-19 క్రికెట్‌కే పరిమితం అయినప్పటికీ, భవిష్యత్తులో టీమిండియా కోసం వైభవ్ సూర్యవంశీ కూడా అదే చేస్తున్నట్లు కనిపించవచ్చు.

# గృహిణి అని గర్వంగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్




బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.




# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.




# నటుడు విజయ్ కారుకు ప్రమాదం

## జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 6:** హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

# బద్రీనాథ్‌ను దర్శించుకున్న రజనీకాంత్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** హిమాలయాల పర్యటనలో ఉన్న ప్రముఖ నటుడు రజనీకాంత్ సోమవారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆయన దేవాలయానికి వెళ్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం రిషికేష్‌ను సందర్శించిన తలైవా రోడ్డు పక్కన సాదాసీదాగా ఆహారం తింటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. సింప్లిసిటీకి మారుపేరు అంటూ అభిమానులు, నెటిజన్లు కొనియాడారు. రజనీకాంత్‌కు ఆధ్యాత్మిక చింతన ఎక్కువనే సంగతి తెలిసిందే. ఏటా ఆయన హిమాలయాలకు వెళుతుంటారు. ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకులను పలకరించిన రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్ 2' లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకుడు. 'జైలర్'లో కనిపించి మెప్పించిన ప్రముఖ నటులు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, జాకీ ష్రాఫ్ సీక్వెల్‌లోనూ నటిస్తుండగా.. ఈసారి వారితోపాటు బాలకృష్ణ కూడా కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463